

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

March 03 - 09, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 108 | పేజీలు : 8




రూ.30 లక్షలతో ఆధునీకరించిన

## 'నాగావళి' ప్రారంభం

ఏయూలో అందుబాటులోకి మరో నూతన హాస్టల్

విద్యార్థులతో ప్రారంభింప జేసిన వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రూ.30లక్షల నిధులతో ఆధునీకరించిన హాస్టల్ భవన సముదాయం నాగావళి పేరిట అందుబాటులోకి వచ్చింది. నాడు నేడు పథకంలో భాగంగా అభివృద్ధి చేసిన ఈ హాస్టల్‌ను ఇటీవల విద్యార్థినులతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ప్రారంభించారు. కళాశాలలో పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా అదనపు హాస్టల్ అందుబాటులోకి తెచ్చినట్లు వీసీ వెల్లడించారు. కొత్త హాస్టల్ వసతి అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం వీసీ సౌకర్యాలపై విద్యార్థినులతో ముచ్చటించారు. విద్యార్థినులతో కలిసి మెస్‌లో వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్‌తో పాటు ఉన్నతాధికారులు అల్పాహారం చేశారు. **తరువాయి 4 లో**



వర్సిటీలో

# ఉమెన్స్ డే జోష్

వివరాలు 7లో..

అవకాశాల దిశగా ప్రోత్సాహంతోనే

## మహిళ సాధికారత సాధ్యం

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**ఏయూ న్యూస్, మార్చి :** సౌకర్యాలు కల్పన, అవకాశాలు దిశగా ప్రోత్సాహించడం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి అన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏయూలోని డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెంటర్ డైరెక్టర్ ఆచార్య ఏ.పల్లవి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా డాక్టర్ దుర్గాభాయి దేశముఖ్ చిత్రపటానికి వీసీతో పాటు అతిథులు, ఉన్నతాధికారులు తొలుతా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు అన్ని అంశాల్లోను సమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరముందన్నారు. మహిళలు ఉన్నత విద్య దిశగా చైతన్యవంతులు కావాలంటే అందుకు మగవారితో పాటు కుటుంబ సహకారం అవసరమన్నారు. మహిళలకు సమ ప్రాధాన్యత దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎనలేని కృషి చేస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎగ్జికుటీవ్ కౌన్సిల్‌తో పాటు అన్నింటా 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వీసీ వెల్లడించారు. **తరువాయి 2 లో**

---

ఏయూను సందర్శించిన

## ఆస్ట్రేలియా ప్రతినిధి

ఏయూలో వెస్టన్ ఆస్ట్రేలియా కార్నర్ ఏర్పాటు, కోర్సుల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యంపై చర్చ



**ఏయూ న్యూస్, మార్చి :** ఆస్ట్రేలియా ప్రతినిధి బ్రోడెరిక్ మోన్‌క్రిఫ్ ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వెస్టన్ ఆస్ట్రేలియా గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్‌గా వ్యవహారిస్తున్న ఆయన తొలుతా ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల పూర్వ డీన్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావుతో సమావేశమయ్యారు. అనంతరం ఇరువురు కలిసి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో ఆయని కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ వెస్టన్ ఆస్ట్రేలియా కార్నర్ ఏర్పాటు చేయడం, సంయుక్తంగా కోర్సుల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం చేయడం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయూలో ఎంతో శక్తివంతమైన ఫార్మశీ కశాశాల, సైన్స్, ఆర్ట్స్, న్యాయ కళాశాల ప్రత్యేకతలను రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ఆయనకు వివరించారు. ఉన్నత విద్యా ప్రగతిలో ఏయూతో కలిసి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏయూ తరపున బ్రోడెరిక్‌ని రిజిస్ట్రార్ సత్కరించారు. ఈ సందర్భంగా ఏయూలో నూతనంగా నిర్మించిన ఎలిమెంట్ భవనం, ఆ-హబ్‌లను బ్రోడెరిక్ సందర్శించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఏయూ ఉన్నతాధికారులతో

## విద్యాశాఖ మంత్రి సమీక్ష



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. తొలుత వర్సిటీకి విచ్చేసిన మంత్రి బొత్స సత్యనారాయణకు వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి పరిపాలన భవనం ఎదుట స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ టైంస్కేల్, 28 రోజుల ఉద్యోగులు మంత్రికి వారి వినతిపత్రాలను అందజేశారు. అనంతరం ఏయూలో పనిచేస్తున్న టైం స్కేల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం, 28 రోజుల ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేయడంపై వర్సిటీ ఉన్నతాధికారులు ఆయనతో చర్చించారు. ఉద్యోగులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మంత్రిని కోరారు. ఉద్యోగులకు పర్మినెంట్, టైంస్కేల్ అమలు చేయడం వలన కలిగే అదనపు అర్థిక భారాన్ని అవసరమైతే తాము వర్సిటీ అంతర్గత నిధుల నుంచి భరిస్తామని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మంత్రి బొత్సాకు సూచించారు. దీనిపై మంత్రి బొత్సా సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావులతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఉద్యోగులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని వారికి సూచించారు. సాధ్యమైనంత త్వరగా నిర్ణయం వెల్లడించాలన్నారు. విద్యాశాఖ మంత్రి, ఏయూ అధికారులు తమ విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.











# అవకాశాల దిశగా ప్రోత్సాహంతోనే

# మహిళ సాధికారత సాధ్యం



మొదటి పేజీ తరువాయి

వర్సిటీలో పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా 6 హాస్టల్స్‌ని గత నాలుగు సంవత్సరాలలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతీ విభాగంలో విద్యార్థినిలకు రెస్ట్‌రూమ్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఏయూ పాలక మండలిలో సైతం 50 శాతం మంది మహిళలకు ప్రాధాన్యం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా విద్యకు, మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో సైతం పరుషులతో సమానంగా మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. మహిళలు ఉన్నత విద్య, లక్ష్యాలు వైపు అడుగులు వేయాలంటే అందుకు అనుగుణంగా సౌకర్యాలు వారికి ఉండాలన్నారు. ప్రతీ విద్యార్థిని చదువుకునే సమయంలోనే తమ జీవితాన్ని ఉన్నతంగా మలచుకునే దివగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. భవిష్యత్ జీవితం పట్ల ఉన్నతమైన కలలను కనడం అలవాటు చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థినుల సౌకర్యార్థం అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించిన ఆయన ప్రతి అంశంలోను విలువలకు వారధులుగా యువతరం నిలవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి వ్యక్తిత్వం చాలా ప్రధానమన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం అసాధ్యమన్నారు. థామస్ ఆల్వా ఎడిషన్‌ని ఆయని తల్లి తీర్చిదిద్దిన విధానం విద్యార్థులకు వివరించారు. మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు ఆచార్య ఏ.పల్లవి అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా నాలుగు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఎస్.కె.భట్టి, ఆచార్య వి.విజయలక్ష్మి, ఓఎస్‌డీ ఆచార్య కృష్ణమోహన్, వర్సిటీ మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీతలు మహిళ దినోత్సవాన్ని పురష్కరించుకొని ప్రసంగించారు. అనంతరం వీసీ, రిజిస్ట్రార్లు ఆచార్య ఏ.పల్లవి, డాక్టర్ కె.రవికుమార్ సంయుక్తగా రాసిన 'వర్కు లైఫ్ బ్యాలెన్స్ ఆఫ్ ఉమెన్ ఎంప్లాయ్ ఇన్ రిటైల్ సెక్టార్' పుస్తకాన్ని, కేంద్ర పూర్వ సంచాలకురాలు డాక్టర్ పి.ఉష రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. మహిళల్లో చైతన్యానికి కృషి చేస్తున్న పలువురిని సత్కరించడంతో పాటు వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సలహాదారు శ్రీదేవి, ఆచార్య విజయోహన్, ఆచార్య యుగంధర్, ఆచార్య సాల్మన్ బెన్నీ, వర్సిటీ మహిళా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.




## అంతర్జాతీయ ప్రమాణాలతో

# ఏపీలో ఉన్నత విద్యాభివృద్ధి

### విధానపరమైన, మౌలిక వసతులు విషయంలో

### ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేసింది

### ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ వెల్లడి

**ఏయూ న్యూస్, మార్చి :** అంతర్జాతీయ ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యాభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ అన్నారు. 'అవర్ స్టేట్ -అవర్ లీడర్ఇండియన్ ఇటెలెక్చువల్ ఫోరం' ఆధ్వర్యంలో ఇటీవల ఏయూ టి.ఎల్.ఎన్. సభామందిరంలో నిర్వహించిన 'పాలనలో కొత్త పంథా – మన కోసం మన వద్దకు సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గత ఐదేళ్లలో అనేక విధానపరమైన మార్పులను రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్య కమర్షియల్‌గా మారి పేదవారికి మూడు దశాబ్దాలుగా దూరమవుతూ వచ్చిందన్నారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. నేడు ఏపీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన వెనకడుకు వేయకుండా విద్యా రంగానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాన్ని వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలను వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించారని, గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నేడు సీఎం జగన్ మోహనరెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి, వైద్య రంగంలో 50 వేలకు పైగా సిబ్బంది నియామకం వంటివి జరిగాయన్నారు. రెండు లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి యువత బంగారు భవిష్యత్‌కు మార్గం చూపారన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్‌దాస్ మాట్లాడుతూ నాడు-నేడు పథకంలో పాఠశాలలను అభివృద్ధి చేసిన విధానం ప్రశంసనీమన్నారు. నేడు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. సభాధ్యక్షులు ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్, ఫూలే ఆశయాల సాధనకు సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. ఎడెక్స్ ద్వారా గ్లోబల్ ఎడ్యుకేషన్‌ని పేద విద్యార్థులకు చేరువచేశారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, ఆచార్య టి.తిమ్మారెడ్డి, జి.శాంతమూర్తి, సురేష్ బేత తదితరులు ప్రసంగించి ఉన్న విద్యా ప్రమాణాల పెంపులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏయూ అధ్యాపకులు, బోధనేతర ఉద్యోగులతో పాటు విద్యార్థులు, పరిశోధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## అసిరినాయుడుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి దుంగ అసిరినాయుడు కి డాక్టరేట్ లభించింది. ఏయూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో 'ఎక్స్‌ఫర్‌మెంటల్ అండ్ న్యూమరికల్ ఎనాలసిస్ ఆఫ్ ఫోర్స్‌డ్ కనవెక్టీవ్ హీట్ ట్రాన్స్‌ఫర్ యూజింగ్ హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్ ఇన్ ఏ సర్కులర్ ట్యూబ్ విత్ ఇన్‌సర్ట్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో అసిరినాయుడు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కూన రాంజీ మరియు ఆచార్య ఎస్‌వీ నాయుడు పర్యవేక్షణలో అసిరినాయుడు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## జెర్రిపోతుల మనోజ్ఞకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని జెర్రిపోతుల మనోజ్ఞకి డాక్టరేట్ లభించింది. ఏయూ కామన్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'వర్క్‌ఫోర్స్ డైవర్సిటీ అండ్ ఇట్స్ ఇఫ్ల్యూయిన్స్ ఆన్ ఎంప్లాయ్ ఫెరెఫామెన్స్ ఏ స్టడీ ఆఫ్ బెల్-హెచ్‌పీవీపీ విశాఖపట్నం' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో మనోజ్ఞ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎన్.కిషోర్‌బాబు పర్యవేక్షణలో మనోజ్ఞ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## చీపురుపల్లి పాదాలుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి చీపురుపల్లి పాదాలకి డాక్టరేట్ లభించింది. ఏయూ అర్థశాస్త్ర విభాగంలో 'ఇంపాక్ట్ ఆఫ్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ ఇన్ ఇంప్రూవ్‌ంగ్ అగ్రికల్చరల్ ప్రోడక్టీవిటీ ఆఫ్ సెలెక్టడ్ క్రాప్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో పాదాలు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య జి.నాగరాజు పర్యవేక్షణలో పాదాలు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## ప్రసన్న జ్యోతికు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని దోనిపాటి ప్రసన్నజ్యోతికి డాక్టరేట్ లభించింది. ఏయూ కెమికల్ ఇంజీనీరింగ్ విభాగంలో 'స్టడీస్ ఆన్ సెల్యూలాజ్ ప్రోడక్సన్ బై బాక్టీరియా యూజింగ్ ఇన్ సిలికో అండ్ స్టాటస్టికల్ ఎనాల్సిస్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో ప్రసన్నజ్యోతి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎన్.ఎమ్.యుగంధర్ పర్యవేక్షణలో ప్రసన్న జ్యోతి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## కొట్నాన రమేష్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి కొట్నాన రమేష్‌కి డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంగ్లీషు విభాగంలో 'యన్టీవింగ్‌ంగ్ నరెటివ్ ఆఫ్ పొలిటికల్ కాన్స్యుషినెన్చ్ అండ్ ఫెమినజమ్ ఇన్ ద సెలెక్టడ్ నొవెల్స్ ఆఫ్ నయనతార షాగల్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో కొట్నాన రమేష్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ పర్యవేక్షణలో పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## ధర్మాన చిన్నారావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి ధర్మాన చిన్నారావుకు డాక్టరేట్ లభించింది. ఏయూ రసాయన శాస్త్ర విభాగంలో 'స్టడీస్ ఆఫ్ మాల్‌క్యూలర్ ఇంటారాక్షన్, ఎఫ్‌టీ-ఐఆర్ అండ్ యాంటిబాక్టిరీయల్ యాక్టీవిటీ ఇన్ బైనారీ లిక్విడ్ మిక్సర్స్ ఆఫ్ జెరనీల్ ఎసిటేట్ విత్ సమ్ ఆర్గానిక్ కాంపౌండ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో ధర్మాన చిన్నారావు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య బి.వెంకటశ్వరరావు పర్యవేక్షణలో ధర్మాన చిన్నారావు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

# ఉత్సాహంగా యువభేరి సక్సెస్ మీట్

**ఏయూ న్యూస్, మార్చి :** సౌత్ జోన్ యూత్ పెస్టివల్ 'యువభేరి' సక్సస్ మీట్ ఇటీవల ఉత్సాహంగా జరిగింది. గత జనవరిలో ఏయూ ప్రతిష్టాత్మకంగా ఈ యువభేరీ సౌత్ జోన్ యూత్ ఫెస్ట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఫెస్ట్ విజయవంతం కావడంతో సక్సస్ మీట్‌ను వర్సిటీ టీఎల్ఎన్ సభామందిరంలో ఇటీవల నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఫెస్ట్ కన్వీనర్ ఆచార్య ఎన్.విజయమోహన్‌తో పాటు కమిటీ ప్రతినిధులంతా సమిష్టి కృషితో యువభేరిని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమాలు నిర్వహణ, వసతి ఏర్పాట్లు, సౌకర్యాలు ఇలా అన్నింటా ప్రత్యేక శ్రద్ధ వహించి వర్సిటీ సత్తా చాటారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ ద్వారా వర్సిటీకి జాతీయస్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి విశాఖ ఖ్యాతిని పెంచే విధంగా అనేక జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలు ఇక్కడ జరగాలని కోరుకుంటున్నారన్నారు. ఈ దిశగా రానున్న రోజుల్లో వర్సిటీని మరిన్ని ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వేదికగా నిలుపుతామన్నారు. సక్సస్‌ను ప్రతి ఒక్కరూ సొంతం చేసుకున్నప్పుడే దానికి పరిపూర్ణత వస్తుందన్నారు. వర్సిటీ వందేళ్ల వేడుకల నేపథ్యంలో భవిష్యత్తులో ఆల్ ఇండియా యూత్ ఫెస్ట్‌ను సైతం నిర్వహిస్తామని వీసీ పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ సమిష్టి కృషితోనే యువభేరి విజయవంతం అయ్యిందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంతో పాటు కమిటీ సభ్యుల సహకారాన్ని అభినందించారు. వర్సిటీ వందేళ్ల వేడుకల్లో మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. ఆచార్య పల్లవి మాట్లాడుతూ వీసీ సార్ ప్రోత్సాహంతో ఈ వేడుకను విజయవంతం చేశామన్నారు. వేడుక అధ్యాంత ఆయన్ని మిస్సాయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, దర్శకుడు మహేంద్ర చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య విజయమోహన్, ఆచార్య టి.షారోన్‌రాజు, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య వీర్రాజు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# రూ.30 లక్షలతో 'నాగావళి' ఆధునికీకరణ

మొదటి పేజీ తరువాయి

విద్యార్థినుల యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపల్స్ ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య ఎస్.కె.భట్టి. ఆచార్య కె.విశ్వేశ్వరరావు, చీఫ్ వార్డెన్ .కె.దుర్గారాణి, తదితరులు పాల్గొన్నారు. ఈ హాస్టల్ భవనానికి నాగావళిగా వీసీ నామకరణం చేశారు. గతంలో బాలురకు వినియోగించిన బ్లాక్-4 హాస్టల్‌ని ఇప్పుడు పూర్తి స్థాయిలో అధునీకరించి విద్యార్థిమలను కేటాయించారు. గుండ్రంగా ఉండే. ఈ భవనంలో మొత్తం 96 గదులు ఉన్నాయి. ఒక్కో గదిలో ఇద్దరి చొప్పున 192 మంది విద్యార్థినులకు వసతి కల్పించారు. అవసరమైన మంచాలను వర్సిటీ సమకూర్చింది. మూడు అంతస్తుల్లో మొత్తం ఆరు టాయిలెట్స్ బ్లాక్‌లను అభివృద్ధి చేశారు. అధునాతన టైల్స్ వేసి కొత్తగా తీర్చిది ద్దారు. హాస్టల్ బయట పాడైన నీటి సరఫరా, డ్రైనేజీ పైపులను పూర్తిస్థాయిలో మార్పు చేశారు. పై అంతస్తులో నీటి నిల్వ కోసం అదనంగా ట్యాంకులను ఏర్పాటు చేశారు. దీంతో పాటు హాస్టల్ భవనం చుట్ట ఒక వైపు సిమెంట్ గోడను, మరో వైపు ఎత్తయిన ఇనుప కంచెను నిర్మించారు. మహిళ విద్యార్థులు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వీసీ ఆదేశాల మేరకు ఏయూ ఇంజినీరింగ్ కార్యాలయం అధికారులు ఆయా పనులు చేపట్టారు.







# మహిళా వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ మహిళా వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల సమక్షంలో కేకు కటింగ్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా విద్యార్థులకు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



## నృత్య విభాగంలో

# స్మారక బహుమతి




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నృత్య విభాగంలో స్మారక బహుమతిని ఏర్పాటు చేశారు. విభాగ ఆచార్యులు కె.సరస్వతి విద్యార్థి 'కూచిపూడి పితామహుడు శ్రీ సిద్దేంద్రయోగి మెమోరియల్ ప్రైజ్' ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైజ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన రూ. 1.5 లక్షలు నిధులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కలిసి అందించారు. విభాగంలో ఎం.ఏ డాన్స్‌లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఈ ప్రైజ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లో

# అతిథి ఉపన్యాసం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఇటీవల ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అండ్ కార్పొరేట్ ఫెయిల్యూర్స్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ శామ్యూల్ నాగదేశీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ విదేశాల్లో కార్పొరేట్ ఫెయిల్యూర్స్ జరిగిన విధానాన్ని ఉదాహరణలతో వివరించారు. దేశంలో 1998లో జరిగిన వేస్ట్ మేనేజ్ మెంట్ కుంభకోణం, 2001లో ఎన్రాన్ కుంభకోణం 2002లో టైకో కుంభకోణం, 2003లో హెల్త్ సౌత్ కుంభకోణం, ఫ్రెడీ మాక్ కుంభకోణం, 2005లో అమెరికన్ ఇన్సూరెన్స్ గ్రూప్ కుంభకోణం, 2008లో లెహమాన్ బ్రదర్స్, బెర్నీ నాడాఫ్ కుంభకోణం, 2003లో జరిగిన సత్యం కుంభకోణలను కేస్ స్టడీలతో సహ వివరించారు. ఇంటర్నల్ ఆడిట్ ఫ్రేమ్ వర్క్ ఉపయోగించి ఫైనాన్షియల్ రిపోర్టింగ్ ఏ విధంగా చేయాలనే విషయంపై అవగాహన కల్పించారు. ప్రతి ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి తన భవిష్యత్తులో ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ అంతా శామ్యూల్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, డాక్టర్ బి. సుబ్బయ్య, కామర్స్ మేనేజ్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 'మెటీరియల్స్ అండ్ టెక్నాలజీస్'పై సదస్సు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో శనివారం మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల్లో మెటీరియల్స్ అండ్ టెక్నాలజీల వినియోగం అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ, ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ వైజాగ్ చాప్టర్ విశాఖ ప్రాంతీయ కేంద్రాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఐఐటీ మద్రాసు సివిల్ ఇంజినీరింగ్ విభాగ విశ్రాంత ఆచార్యుడు రాజగోపాల్ స్థిరమైన నిర్మాణాల కోసం జియో సింథటిక్స్ వినియోగంపై ప్రసంగించారు. జాతీయ రహదారులు, రైల్వే నిర్మాణాలు పేవ్ మెంట్ నిర్మాణం వంటివి పలు ఉదాహరణలతో వివరిస్తూ జియో సింథటిక్స్ ఉపయోగాలు, అనువర్తనాలను తెలియజేశారు. స్త్రీజా గ్లోబల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బి.వి. నాగరాజ్ కుమార్ మాట్లాడుతూ ఎత్తయిన వాణిజ్య నిర్మాణాలు, బ్రిడ్జిల నిర్మాణాల విధానాన్ని వివరించారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఏజీఎం(టెక్నికల్) కె.వెంకట రామనీ మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో కాంక్రీట్ నిర్మాణాల మరమ్మ తులు, నిర్వహణ వ్యయాన్ని తగ్గిస్తూ వాటి జీవిత కాలాన్ని పెంచడంలో కాంక్రీట్ ప్రాముఖ్యాన్ని తెలియజేశారు. కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య సి.ఎన్.వి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆచార్య కె. శ్రీనివాసరావు, ఆచార్య పి.వి.వి. సత్యనా రాయణ, ఆచార్య కె.దుర్గారాణి, ఆచార్య ఆదిశేషు, డాక్టర్ కె. రాజశేఖర్, వివిధ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, పలు ప్రభుత్వ రంగ సంస్థల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వృద్ధులు.. భావితరాలకు వారధులు



**ఏయూ న్యూస్, మార్చి :** వృద్ధులు ప్రస్తుత, భావి తరాలకు వారధులుగా నిలుస్తారని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు అన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ రీజినల్ రిసోర్స్, ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్ధుల సమస్యలపై సలహాలు మూడు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం, సహాయం చేయడం ఒక వరంగా భావించాలన్నారు. వృద్ధుల సైతం ఉత్సాహంగా రోజువారీ కార్యక్రమాలను నిర్వహించుకుంటూ. ఆరోగ్య జీవనం సాగించాలన్నారు. మానసిక కుంగుబాటును ఎట్టి పరిస్థితుల్లో దరి చేరనివ్వరాదన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.ఆర్.గంగాదరన్ మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఏర్పడటానికి కారణాలు, వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను వివరించారు. ఏయూ సోషల్ వర్క్ విభాగ అచార్యులు కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధుల సమస్యలు, వారికి సమాజం నుంచి కల్పించాల్సిన భద్రత. తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య శివ రావు, వివిధ వృద్ధాశ్రమాలలో పని చేస్తున్న కౌన్సెలర్లు, మేనేజర్లు, కేర్ టేకర్లు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన ప్రభుత్వ సలహాదారు

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ ఇటీవల సందర్శించారు. ఒక సదస్సులో పాల్గొనేందుకు ఏయూకు విచ్చేసిన ఆయన వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో గత కొన్నేళ్లుగా జరుగుతున్న విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలను అజయ్ కలామ్‌కి వారు వివరించారు. అంతర్జాతీయంగా వర్సిటీని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూతో ఏపీ గ్రాండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ ఎంఓయూ




ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గ్రౌండ్ వాటర్–వాటర్ ఆడిట్ విభాగం అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రెండు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా భూగర్భ జలశాఖ సిబ్బందికి అవసరమైన శిక్షణ, పరిశోధన ప్రాజెక్టుల నిర్వహణ, ఏయూ విద్యార్థులకు ప్రత్యక్ష నైపుణ్య శిక్షణ అందించడం తదితర అంశాలలో రెండు సంస్థలు కలసి పనిచేస్తాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నిత్యం సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలను గుర్తించి పరిష్కారాలు చూపే బాధ్యతను ఏయూకు ఇవ్వాలని సూచించారు. వీటిని అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా తాము పనిచేస్తామన్నారు. అదే విధంగా ఏయూలోని పరిశోధకులు గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ విభాగంతో కలసి పనిచేస్తామన్నారు. విద్యార్థుల శక్తిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏపి గ్రౌండ్ వాటర్ ఆడిట్ విభాగం డైరెక్టర్ జాన్ సత్యరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, ఏయూ జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.ఎస్.ఎన్.రెడ్డి, ఆచార్య ఇ.ఎన్. ధనుంజయరావు, ఆచార్య ఏ.యుగంధరరావు, ఆచార్య ఏ.వి.ఎస్.ఎస్.ఆనంద్ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంకుర సంస్థలకు రూ.50 లక్షలు మంజూరు



ఏయూ న్యూస్, మార్చి : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ ఆలోచనలను ఆవిష్కరణల దిశగా నడిపించడానికి ఉపయుక్తంగా ఇగ్నీషియన్ గ్రాంట్‌గా రూ.50 లక్షలను ఏడుగురు ఔత్సాహిక అంకుర సంస్థల నిర్వాహకులకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆ హబ్ అందించింది. ఇటీవల ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏడు అంకుర సంస్థల నిర్వాహకులకు దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలను అందించారు. భారత శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డిఎస్‌టి నుంచి నేషనల్ ఇనీషియేటివ్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ హార్నెస్సింగ్ ఇన్నోవేషన్స్–ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్(నిధి ఐటిబిఐ) గ్రాంట్‌లో భాగంగా ఆ–హబ్ వీటిని అందించింది. ఇగ్నీషియన్ గ్రాంట్‌గా అందించే నిధులతో తమ ఉత్పత్తులకు సంబంధించిన ఇన్నోవేటర్స్ ప్రోటోటైప్, వర్కింగ్ మోడల్స్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. దేశ వ్యాప్తంగా 53 మంది దరఖాస్తు చేయగా, విభిన్న దశల్లో నిపుణులు పరిశీలించి కేవలం 7 గురిని ఎంపిక చేశారు. వీరికి నిధులను అందించడానికి సంబంధించిన ఒప్పందాన్ని చేసుకున్న పత్రాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు, ఏయూ ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, వి.దివాకర్, భావన షా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్‌గా ధనుంజయరావు

ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వ విద్యాలయం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్‌గా ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఏయూ వీసీ ఆచార్య వీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్ నుంచి ఆయన ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం ఆయన కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య ధనుంజయరావును వర్సిటీ ఆచార్యులు, విదేశీ విద్యార్థులు అభినందించారు. ఆచార్య ధనుంజయరావు 2012–2014 కాలంలో ఏయూ డీన్‌గా, 2014–16 సంవత్సరంలో ఆదికవి నన్నయ వర్సిటీ రిజిస్ట్రార్‌గా, ఇంచార్జి వీసీ(ఎఫ్ఏసి) గా బాధ్యతలు నిర్వహించారు. 2017–2023 మధ్య కాలంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆచార్య ధనుంజయరావు ఎంతో సమర్థవంతంగా సేవలను అందిస్తూ అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను 1000 మార్క్‌ని చేరే విధంగా విశేషంగా కృషిచేసారు. ఆయన వర్సిటీకి అందిస్తున్న సేవలు నేపథ్యంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆయన్ని మరోసారి వర్సిటీ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్‌గా నియమించారు.




## ఉన్నత ఆశయం దిశగా

# అడుగులు వేయండి

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా మారండి




ఏయూ న్యూస్, మార్చి : యువత ఉన్నత ఆశయం దిశగా అడుగులు వేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన జియో ఫిజిక్స్ విభాగం యాన్యువల్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యాసంబంధ వాతావరణాన్ని పూర్తిస్థాయిలో మార్పు చేసామన్నారు. ఇక్కడ ప్రతీ విద్యార్థి ప్రతిభావంతుడేనన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలని సూచించారు. ఏయూలో స్టార్టప్ ఇంక్యుబేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేశామని వీటిలో 152 సంస్థలు పనిచేస్తూ ఏడు వేలమందికిపైగా ఉపాధిని కల్పిస్తున్నాయన్నారు. ముందుగా యువత తమ సామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. నిరంతరం వీటిని మెరుగుపరచుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. విలువలను ఎన్నడూ విడువరాదన్నారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ డీన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ, జియో ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య పి.వి.నాయుడు, ఆచార్య పి.రాజేంద్ర ప్రసాద్, నన్నయ వర్సిటీ మాజీ వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సెట్ దరఖాస్తు గడువు పెంపు

ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష(ఏపి సెట్ 2024) దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించామన్నారు. విద్యార్థులు ఎటువంటి అపరాధా రుసుము లేకుండా ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రూ.2 వేల అపరాధ రుసుముతో మార్చి 25 వరకు, రూ.5 వేల అపరాధ రుసుముతో ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఏపిసెట్ ప్రవేశ పరీక్షను 30 సబ్జెక్టులలో ఏప్రిల్ 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 8 రీజినల్ కేంద్రాల పరిధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# పరిశోధకురాలికి పురస్కారం



ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వ విద్యాలయం హిందీ విభాగం పరిశోధకురాలు డాక్టర్ వి.సరోజినికి కబీర్ కోహినూర్ సమ్మాన్ 2024 పురస్కారం లభించింది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కా రాన్ని సద్గురు ఆశ్రమం అందజేసింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో సరోజినిని అభినందించారు.

# జెఆర్ఎఫ్ సాధించిన విద్యార్థి



ఏయూ న్యూస్, మార్చి : హిందీ విభాగంలో జెఆర్ఎఫ్ సాధించిన షేక్ మనల్లా హుస్సేన్‌ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయిలో నిర్వహించే జెఆర్ఎఫ్ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.





# వర్సిటీలో ఉమెన్స్ డే జోష్

**ఏయూ న్యూస్, మార్చి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఏయూలోని డాక్టర్ దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వర్సిటీ క్యాంపస్ కళాశాల విద్యార్థులు, ఆచార్యులను భాగస్వామ్యులను చేస్తూ ఈ వేడుకలు జరిగాయి. దీంతో వర్సిటీ వ్యాప్తంగా ఉమెన్స్ డే జోష్ నెలకొంది. ఈ వేడుకల్లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం బాస్కెట్ బాల్ మైదానంలో ఇటీవల నిర్వహించిన ఫ్లాష్ మాబ్ విద్యార్థులందరినీ అలరించింది. ఏయూ ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. ఏయూ యునైటెడ్ స్టూడెంట్స్, గర్ల్స్ అప్ విద్యార్థి బృందాలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశాయి. సినీ గీతాలకు అనుగుణంగా యువతీ యువకులు నృత్యాలు చేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మార్చి నెల మహిళలదేనన్న ఆయన ఈ నెలలో ప్రతి ఏడాది వచ్చే ఉమెన్స్ డేకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది వర్సిటీ వ్యాప్తంగా అంతర్జాతీయ ఉమెన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్కుషాప్స్, అవగాహన కార్యక్రమాలతో పాటు యువతను భాగస్వాములను చేసే ఫ్లాస్‌మాబ్స్ వంటి కార్యక్రమాలు ఉత్సాహంగా జరగడం అన్నింటా విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.

ఉన్నత చదువుతో పాటు ఉత్తమ జీవనశైలితోనే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఈ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు ఆచార్య ఎ.పల్లవి మాట్లాడుతూ ఉమెన్స్ డే వేడుకల్లో వర్సిటీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి భాగస్వామ్యంతో మహిళ దినోత్సవ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభించిందన్నారు. ఏయూ యునైటెడ్ స్టూడెంట్స్, గర్ల్స్ అప్ విద్యార్థి బృందాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయోహన్ తదితరులు పాల్గొన్నారు.








## మహిళా నైపుణ్యం, హక్కులపై కార్యశాల

**ఏయూ న్యూస్, మార్చి :** ఉన్నత విద్యతో మహిళా సాధికారత సాకారం అవుతుందని ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి అన్నారు. ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వర్క్‌షాప్‌ను వైవీఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ ఓ మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం మొత్తం విద్యావంతులుగా మారుతారన్నారు. ఫార్మా నిర్వాహకురాలు లీలారాణి మాట్లాడుతూ మహిళలకు విద్య చాలా అవసరమన్నారు. స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సుధా పద్మశ్రీ మాట్లాడుతూ చదువుపై నిరుత్సాహం చూపవద్దని విద్యార్థినుకుఖులు సూచించారు. దామోదర్ సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఆచార్యని నందినీ మాట్లాడుతూ యువత వివాహం విషయంలో ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఉన్నత విద్య, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని వివాహం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, ఓఎస్‌డీ వి.కృష్ణమోహన్, దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు ఆచార్య పల్లవి, క్రీడా విభాగ సంచాలకుడు ఆచార్య ఎన్.విజయ్ మోహన్, డాక్టర్ పి.ఉష, తదితరులు పాల్గొన్నారు.





## వర్సిటీ ప్రగతిపై

# పూర్వ విద్యార్థుల హర్షం

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వకళా పరిషత్ను దేశానికి గర్వకారణంగా తీర్చిదిద్దారని ఏయూ పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో ఆరు దశాబ్దాల క్రితం చదువుకున్న విద్యార్థులు పలువురు శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో ఏయూను అభివృద్ధి చేసిన విధానంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఏయూలో మైదానాల అభివృద్ధి. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడం, ఆక్రమణలకు గురైన ఏయూ భూముల స్వాధీనం చేసుకోవడంపై వీసీని వారు అభినందించారు. శతాబ్ది ఉత్సవాలకు చేరువవుతున్న ఏయూ అభివృద్ధిలో తామంతా భాగమవుతామని, వర్సిటీకి అవసరమైన ఎటువంటి సహాయం అయినా అందిస్తామని చెప్పారు. వారి ప్రతిపాదనకు వీసీ స్పందిస్తూ వర్సిటీకి ఆర్థికపరమైన సహాయం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తోందన్నారు. పూర్వ విద్యార్థుల నిపుణత, జ్ఞానం, అనుభవం నేటి తరానికి అందించాలన్నారు.

## ఏయూలో చదవడం వలనే ఉన్నత స్థానాలు అదిరోహించాను



ఏయూలో చదవడం వలనే నేను ఉన్నత స్థానాలను అదిరోహించాను. ఏయూ లో 1963 స్పెషల్ బిఎస్సీ చదివాను. యూనివర్శిటి చాలా చేంజ్ అయింది. ప్రజెంట్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ఏయూ కోట్లాది విలువ చేసే లాండ్ ను ఏయూ కు తెచ్చారు. నాక్ ఎ గ్రేడింగ్, 70 రిటైర్డె ఆచార్యులను హానరరీ ఆచార్యులుగా నియామకం చేసారు. విద్యార్థులకు సీనియర్ ఆచార్యులతో పాఠాలు చెప్పించడం జరురుగుంది. ఇంత విజన్ ఉన్న వీసీ ప్రసాదరెడ్డి నే చూస్తున్నాను. -

వారణాసి విశ్వనాథం రిటైర్డ్ ప్రొఫెసర్

## సక్సస్ఫుల్ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి చేయడంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సక్సస్ అయ్యారు. మేము పూర్వం చూసిన వర్సిటికంటే ఇప్పుడు చూసిన వర్సిటికి చాలా తేడా ఉంది. విద్యార్థులకు కావలసిన మౌళిక సదుపాయాలు అభివృద్ధి చేసారు. పూర్వ విద్యార్థిగా నేను యూనివర్శిటి లో జరిగిన అభివృద్ధి చూసి గర్వపడుతున్నాను. వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ప్లానింగ్ తోపాటు ఇంప్లిమెంటేషన్ చేయడం లో విజయం సాదించారు. రెండ వ సారి వీసీ గా రావడం వలన వర్సిటి మరింత అభివృద్ధి సాదిస్తుంది.

– వి,ఆర్ నారాయణ స్వామి, పూర్వ డైరెక్టర్ వ్యాయామ విద్యా విభాగం ఏయూ

## ఆంధ్రా యూనివర్శిటి మాకు అమ్మ లాంటిది



ఆంధ్ర విశ్వవిద్యాలయం యూనివర్శిటి అంటే మాకు అమ్మలాంటిదిని నేను 1963 – 66 లో బిఎస్సీ స్పెషల్ చదివాను కెమిస్ట్రీ మెయిన్ సబ్జెక్ట్ మాది, మేము చదివే సమయంలో యూనివర్శిటి అంతటికీ ఓకే ప్రిన్సిపాల్ గండికోట గోపాలరావు ఎంతో మంచి వారు. నేను లెక్చరర్ గాను, లాయర్ గాను నేను స్థిరపడ్డాను. ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కృషి చేసారు. నాక్ గ్రేడింగ్ లో దేశంలోనే మూడవ స్థానంలో నిల్పిన వీసీ గారికి అభినందనలు, వర్సిటిలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు క్రమశిక్షణ కల్గిన విద్య అందించే ఘనత సాదించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎ ప్లస్ ప్లస్ ర్యాంకు సాదించేందుకు వీసీ కృషి అభినందనీయం. ఏయూను దేశంలోనే ఉన్నత యూనివర్శిటిగా తీర్చిదిద్దారు. పూర్వ విద్యార్థిగా నేను గర్వపడుతున్నాను.

ఆచార్య ప్రగడ రాజగణపతి ఏయూ పూర్వ విద్యార్థి

## యూనివర్శిటి చూసి ఆశ్చర్యం కలిగింది



ఆంధ్రాయూనివర్శిటిలో బికాం, ఎంకాం చదివాను, మాది 1963– 66 బ్యాచ్ మా మాస్టారు ఆచార్య శివయ్య గారు, యూనివర్శిటిని చూసేందుకు మా పాత మిత్రులు అందరూ కలిసి రావడం జరిగింది. యూనివర్శిటి చూసి ఆశ్చర్యం వేసింది. ఎక్కడ చూసినా మంచి మంచి భవనాలు ఉన్నాయి. రహదారులు, హాస్టల్స్, ప్రయోగశాలలు చూసి మన యూనివర్శిటియేనా అనిపించింది. మరలా యూనివర్శిటిలో చదవాలని అన్పించి. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేసిన కృషి అమోఘం ఇంత మంచి సదుపాయాలు కల్పించిన వీసీ ప్రసాదరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నాను. మా నాన్నగారు బ్రహ్మజి యూనివర్శిటిలో 80 శాతం భవనాలు నిర్మాణం చేసారు. చాలా భవనాలు రిన్నోవేషన్ చేసి విద్యార్థులకు అందించారు. యూనివర్శిటి చూసి చాలా సంతోషంగా ఉంది.

– జివివి స్వామి పూర్వ విద్యార్థి ఏయూ

## ఏయూ అభివృద్ధి అమోఘం



బిఎస్సి స్పెషల్ మ్యాథమెటిక్స్ 1963 లో చదివాను అలాగే ఎంఎ ఇంగ్లీషు కూడా ఏయూలో నే చదివాను. ఆంధ్రవిశ్వవిద్యాలయం చదవడం వలన ఉన్నత స్థానాలను అదిరోహించగలిగాను. గతంలో ఉన్న యూనివర్శిటికి ప్రస్తుతం ఉన్న యూనివర్శిటి ని చూస్తే అభివృద్ధి అమోఘం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్ ఎంతో బాగుంది. మంచి హార్డ్ వర్కు చేసారు. ఎక్కడ చూసినా మంచి మంచి భవనాలు తోపాటు విద్యార్థులకు కావలసి మౌళిక సదుపాయాలు సమకూర్చారు. అలాగే క్యాంపస్ లో రహదారులు, మంచి మంచి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పడుతున్నారు.

జి. శ్రీహరిరావు పూర్వ విద్యార్థి ఏయూ

## వీసీని చూసి ఉత్సాహం కలుగుతోంది



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బిఎస్సీ స్పెషల్ జువాలజీ, ఎంఎస్సీ జువాలజీ చదివాను, నేను ఆంధ్రా యూనివర్శిటిలో 1963–68 బ్యాచ్, నా చదువు పూర్తి ఇయిన వెంటనే నేను ఒరిస్సా టీచింగ్ ఫ్యాకల్టి గా వెళ్లి నప్పటికి ఏయూ అకడమిక్ స్టాఫ్ కళాశాలకు రీసోర్సెస్ పెర్సన్గా వస్తున్నాను. గతంలో ఉన్న యూనివర్శిటికి ప్రస్తుతం యూనివర్శిటిచాలా తేడా ఉంది విద్యార్థులకు ఆధునికమైన సౌకర్యవలు కల్పించడంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి విజయం సాదించారు. ఆయనను మిగతా యూనివర్శిటిలు ఆదర్సంగా తీసుకోవాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ కి ఆదర్శంగా యూనివర్శిటిని అభివృద్ధి చేసి చూపించారు. నాక్ ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్ తీసుకువచ్చి దేశంలో మూడవ స్థానంలో యూనివర్శిటిని నిల్పించారు. వీసీ ప్రసాదరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నాను.

– శశిభూషణరావు పూర్వ విద్యార్థి ఏయూ

## మంచి మార్క్ సాదించిన వీసీ ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బిఎస్సీ, ఎంఎస్సీ బోటనీ చదివాను యూనివర్శిటిలో అనేక మైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చి మంచి మార్క్ సాదించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి అభినందనలు. యూనివర్శిటి నాక్ గ్రేడింగ్ 3.74 గ్రేడ్ సాదించిన విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చిన వీసీ ప్రసాదరెడ్డి ఏ నని చెప్పాలి, పోలమాంబ టెంపుల్ వద్ద, స్థలాన్ని వర్సిటికి తీసుకువచ్చిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి ప్రశంసలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వర్సిటి విద్యార్థులకు కావల్సిన మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కింది. ఎంతో మంది వీసీలు ను చూసాను కానీ వర్సిటి అభివృద్ధి చేసిన వీసీ ప్రసాదరెడ్డి నే చెప్పాలి.

– రామరాజు
పూర్వ విద్యార్థి ఏయూ

Chief Patron Prof. P.V.G.D. Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr. V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422